www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 30 ఏప్రిల్ 2023
4
చిత్తూరు

ఫోక్సో చట్టం కింద కేసు నమోదు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని ఆవులపల్లి పంచాయతీకి చెందిన వికలాంగురాలైన ఓ మైనర్ బాలికపై శనివారం అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి లైంగిక వేధింపులకు పాల్పడినట్లు అందిన ఫిర్యాదు మేరకు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు.

క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు

ప్రజాశక్తి-తిరుపతి సిటి అమాయక ప్రజలను ఎరగా చేసుకుని సొమ్ము చేసుకోవాలని చూస్తే సహించేది లేదని, క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి హెచ్చరించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐపిఎల్ టీ20 క్రికెట్ మ్యాచ్‌లను ఆసరాగా తీసుకుని, అమాయక ప్రజలను, యువకులను టార్గెట్‌గా ఎక్కువ డబ్బులు సంపాదించొచ్చని ఆశల రేకెత్తిస్తూ, క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తే ఊరుకునేది లేదన్నారు.

కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులను

త్వరితగతిన పూర్తి చేయండి: కలెక్టర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సగిలి షన్మోహన్ హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా సచివాలయంలోని సమావేశం మందిరంలో హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ కుప్పం బ్రాంచ్ కెనాల్ పనుల పురోగతిపై కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్ఒ ఎన్.రాజశేఖర్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులను వేగవంతం చేయాలని, పుంగనూరు బ్రాంచ్ కెనాల్ కెపాసిటీ పెంచేందుకు తీసుకుంటున్న చర్యలపై చర్చించి, ఈ కెనాల్ పనులు పూర్తికావడంతో ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందించేందుకు అవకాశం కలదన్నారు. పుంగనూరు బ్రాంచ్ కెనాల్ కెపాసిటీని 380 నుంచి 1180 క్యూసెక్కుల కెపాసిటి పెంచేందుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ, డిజైన్‌లను సిద్ధం చేస్తున్నామని, కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు 70 శాతం పూర్తి కాబడ్డాయని రెండు నెలల్లో పూర్తి చేస్తామని హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ సి రాజ గోపాల్ కలెక్టర్ కి వివరించారు. ఈ సమీక్షలో హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ విజయ భాస్కర్, ఇరిగేషన్ డిఇ ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలి: జిల్లా అభివద్ధికి తోడ్పడే జాతీయ రహదారులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. శనివారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ జిల్లాలో వివిధ అభివద్ధి కార్యక్రమాలకు అవసరమైన భూసేకరణ ప్రక్రియలో భాగంగా జాతీయ రహదారులు, ఏపీఎస్పీడీసీఎల్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌బ్యూరో స్టేషన్‌ల ఏర్పాటు తదితర శాఖలకు సంబంధిం చిన భూసంబంధిత అంశాలపై కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్ఒ ఎన్ రాజశేఖర్ తో కలిసి సంబంధిత అధికారులతో, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని మండలాల తహశీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. చిత్తూరు, కుప్పం, నగరి ఆర్డీఓలు రేణుకా, శివయ్య, సుజన, ఎన్‌హెచ్ డిప్యూటీ మేనేజర్ లహీర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి, అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ ఆయిషా బేగం, ఏపీఐఐసీ జెడ్ ఎం సోనీ, ట్రాన్స్‌కో ఈఈ శ్రీహరి, సెజ్ సీఐ జోగేంద్ర, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

అభివృద్ధి కార్యక్రమాలకు పాలక మండలి ఆమోదం

ప్రజాశక్తి-ఐరాల: శనివారం వరసిద్ధి వినాయకస్వామి పాలక మండలి సమావేశం ఈఓ కార్యాలయంలో నిర్వహించారు. ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆలయానికి సంబంధించి మాస్టర్ ప్లాన్ అమల్లో భాగంగా మహా ప్రకారం పనులకు ఆమోదం తెలిపారు. దేవస్థానంలో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు సిబ్బందికి జీవో ప్రకారం జీతాలు పెంచుతూ తీర్మానం చేశారు. కళ్యాణ కట్ట సిబ్బందికి ప్రభుత్వ జీవో ప్రకారం జీతాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి ఆమోదం తెలిపారు. సమావేశంలో పాలక మండలి సభ్యులు సోమశేఖర్ గురుకుల్, గోవర్ధన్, గోపి, మారుతిరావు, ఈఈ వెంకటనారాయణ, ఏఈఓలు కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, విద్యాసాగర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

కాణిపాకం అలయ పాలక మండలి సమావేశం

రిజిస్ట్రేషన్‌లోనూ...

'యూజర్' బాదుడు..!

- ఒక్కో డాక్యుమెంట్‌పై రూ.700 భారం
- క్రయవిక్రయాలపై తీవ్ర ప్రభావం

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

విద్యుత్, గ్యాస్, పెట్రోల్, ఆస్తిపన్నులతో పాటు నిత్యావసర వస్తువుల ధరలనూ నిత్యం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాదుతూనే ఉన్నాయి. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం చడీచప్పుడు లేకుండా డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్లపై యూజర్ ఛార్జీలను పెంచి పెనుభారం మోపింది. తిరుపతి బాలాజీ జిల్లా సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో మంగళవారం నుంచి యూజర్ చార్జీలు అమలు చేస్తున్నారు. ఒక్కో డాక్యుమెంట్‌పై రూ 700నుంచి రూ 750వరకు భారం పడుతోంది. ఆయా ప్రాంతాల్లోని ఆస్తుల మార్కెట్ విలువలు తెలియజేస్తూ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ధృవీకరణపత్రాన్ని అందజేస్తుంది. దీనికి ఇప్పటి వరకు రూ 10 తీసుకుంటున్నారు. సవరించిన ధరల ప్రకారం రూ 50 చెల్లించాలి. ప్రతి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ చార్జీకింద ప్రస్తుతం రూ 100నుంచి 200వరకు వసూలు చేస్తున్నారు. దీన్ని రూ 500 చేశారు. రిజిస్ట్రేషన్ జరిగిన ఆస్తి తాలూక దస్తావేజు నకలుకు ఇప్పటివరకు రూ 20 చెల్లిస్తున్నారు. దీని ఖరీదు రూ 100 అయింది. 30ఏళ్లలోపు వివరాలు తెలుసుకునేందుకు(ఈసీ) తీసుకుంటే ఫీజు కింద రూ 200 అంతకంటే ఎక్కువ తీసుకుంటే రూ 500 తీసుకుంటున్నారు. దీనికి యూజర్ చార్జీ ప్రస్తుతం రూ10 ఉండగా ఇపుడు రూ 100 చేశారు. ఒక్కో పేజికి ప్రస్తుతం తీసుకునే రూ 5ను రూ 10 గా పెంచారు. కంప్యూటర్ ఎయిడెడ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ రిజిస్ట్రేషన్ డిపార్టుమెంట్ (కార్డు) కింద అందించే సేవల్లో భాగంగా హార్డ్‌వేర్, నెట్ వర్కింగ్ ఎక్విప్‌మెంట్ ,పవర్‌బ్యాకప్, విద్యుత్ వినియోగ బిల్లు ,ఇతర అవసరాల ఖర్చులు పెరిగాయని పేర్కొంటు ఈపెంపు నిర్ణయం తీసుకుంది.

స్టాంపుల కొరత

అవసరాలకు తగ్గట్లు నాన్-జ్యుడిషియల్ స్టాంపులను కక్షిదారులకు అందుబాటులో ఉంచడంలో రిజిస్ట్రేషన్స్ స్టాంపుల శాఖ విఫలమైంది. రిజిస్ట్రేషన్ ,ఒప్పందాలు అఫిడవిట్, ఇతరత్రా అవసరాల నిమిత్తం ఉపయోగించే ఈస్టాంపులు కొన్ని జిల్లాల్లోని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లోని కాని వెండర్ల వద్ద కానీ లభించడం లేదు. తిరుపతి లో కొంత మంది వెండర్లు కృతిమ కొరత సృష్టిస్తున్నారు. తిరపతి బాలాజీ జిల్లా సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రూ 100స్టాంపులు మాత్రమే విక్రయిస్తున్నారు. మరికొన్నిచోట్ల రూ 10, 20, 50 స్టాంపులు దొరకడం లేదు. దీంతో కొందరు తప్పనిసరి స్థితుల్లో రూ 100స్టాంపుల కోసం డిమాండ్ లేని సబ్ రిజిస్ట్రేర్ కార్యాలయల నుంచి వీటిని తెప్పించుకుంటున్నారు. చిత్తూరు, మదనపల్లి వంటి చోట్ల కూడా స్టాంపుల కొరత ఎక్కువగా ఉంది

సేవల వారీగా పెరిగిన చార్జీలు

సర్వీస్‌పేరు	ప్రస్తుత ధర (రూ.)	కొత్తధర (రూ.)
మార్కెట్ విలువ ఖరారు ధ్రువపత్రం	10	50
ఈసీ సర్టిఫికెట్ యూజర్‌చార్జీ	10	100
సర్టిఫైడ్ కాపీ	20	100
ప్రతి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ చార్జీ	200	500
ఒక్కోపేజికి	5	10
రూ 5వేలలోపు స్టాంపులు	10	50
రూ 5వేల కంటే ఎక్కువ స్టాంపులు	20	100
రూ 10వేలు నుంచి 99,999మద్యన	10	50
రూ లక్ష కంటే ఎక్కువగా	20	100
సర్టిఫైడ్ ఫర్మ్ రిజిస్ట్రేషన్	50	100
రిజిస్టర్ సోసైటి సర్టిఫైడ్ కాపీ	50	100

ఐఐటి, జేఈఈ ఫలితాల్లో

విద్యావికాస్ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న విద్యా సంస్థల వ్యవస్థాపకులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: శనివారం విడుదల చేసిన ఐఐటి, జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో స్థానిక కొంగారెడ్డిపల్లిలోని శ్రీ విద్యావికాస్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచారని కళాశాల కరెస్పాండెంట్ ప్రకాష్ చంద్రారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన విద్యార్థులు జన్యశ్రీ 97.95, పవిత్ర 96.94, మౌనిక 96.48, సంతోష్ 95.67 మార్కులు సాధించి ప్రథమ స్థానం కైవశం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఐఐటి, జేఈఈ ఫలితాల్లో 21 మంది విద్యార్థులు అర్హత సాధించిన్నట్లు తెలిపారు. ఐఐటి ఫలితాల్లో మొదటి స్థానం బిటెక్ అడ్మిషన్‌కు 26 మంది విద్యార్థులు అర్హత సాధించిన్నట్లు కళాశాల ప్రిన్సిపల్ మధుమూర్తి తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు విజ్ఞానదీప్తిని విద్యా సంస్థల వ్యవస్థాకులు రామచంద్రారెడ్డి, రామాంజులు, నరేష్ చంద్రారెడ్డిలు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాజు, కళాశాల డీన్ శ్రీనివాసులు, ఏఓ గోపి, అధ్యాపకులు పాల్గొన్నారు.

జేఈఈ ఫలితాల్లో శ్రీవివేకానంద టాప్

ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న కరెస్పాండెంట్ సత్యనారాయణ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: శనివారం ప్రకటిచించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో చిత్తూరు మురుగాన్‌పల్లిలోని శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థి సాయి తేజారెడ్డి 99.17 మార్కులు సాధించి టౌన్ టాఫర్‌గా నిలిచారని శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల కరెస్పాండెంట్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు నితిన్ 96.12, రేష్మ 93.64, మోహనకృష్ణ 93.16, దీపేంద్ర 92.21, హర్షిత 92.14, పవన్‌తేజ్ 91.95, దీపా 91.52, హేమసాయి 90.83, జోషితారెడ్డి 90.33 మార్కులు సాధించారని అలాగే 26 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్ పరీక్షలకు అర్హత సాధించారని పేర్కొన్నారు. జేఈఈ మెయిన్స్‌లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కరెస్పాండెంటట్ సత్యనారాయణ, ప్రిన్సిపల్ నాగరాజశెట్టిలు అభినందించారు.

ఎరువుల పైకం కాజేసిన సిబ్బందిపై చర్యలు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఆర్‌బికెల ద్వారా 2022-2023 సంవత్సరంలో ఎరువులు అమ్మగా వచ్చిన సొమ్మును మార్క్‌ఫెడ్‌లో జమ చేయకుండా కాజేసిన వ్యవసాయ అనుబంధశాఖలో పని చేస్తున్న సిబ్బందిపై కలెక్టర్ చర్యలు తీసుకుంటున్నట్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెద్దపంజాణి మండలం అమ్మరాజులపల్లి ఆర్‌బికె శ్రీనివాసులు, బంగారుపాళ్యం, తుంబకుప్పం ఎంపిఇఒ పరారీలో ఉన్నాడు. వెదురుకుప్పం మండలం తిరుమలాయపల్లి ఆర్‌బికె సునీల్‌కుమార్, ఆర్‌బికె ఇన్‌ఛార్జ్ పరారీలో ఉన్నారు. చౌడేపల్లి ఆర్‌బికె మహ్మద్ అర్షద్, పూతలపట్టు మండలం పోలవరం ఆర్‌బికె రాకేష్, పులిచర్ల మండలం కావేటిగారిపల్లె ఆర్‌బికే భావనారెడ్డి ఉద్యోగానికి రాజీనామా చేశారు. రామకుప్పం మండలం కొంగనపల్లె ఆర్‌బికె సుబ్రమణ్యం ఉద్యోగానికి రాజీనామా చేసి శాంతిపురం మండలంలో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నాడు. పై తెలిపిన ఆర్‌బికెలు ప్రభుత్వం మార్క్‌ఫెడ్‌తో సరఫరా చేసిన ఎరువులను విక్రయించిన సొమ్మును మార్క్‌ఫెడ్‌కు చెల్లించకుండా కాజేశారని వీరిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటూ సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

లోకోస్ సేవలను విస్తృతం చేయాలి: పిడి తులసి

సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌డిఎ పిడి తులసి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జిల్లాలో స్వయం సహాయక సంఘాల ఆర్థిక లావాదేవీలతో పాటు సమగ్ర వివరాలను క్రోడీకరించే విధంగా రూపొందించిన లోకోస్ యాప్ సేవలను విస్తతం చేయాలని చిత్తూరు జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ తులసి తెలిపారు. శనివారం చిత్తూరులోని జిల్లా సమాఖ్య సమావేశంలో జిల్లాలో మూడవ విడతలో తొమ్మిది మండలాలకు చెందిన ఏపీఎంలు, సీసీలకు లోకోస్ యాప్ వినియోగంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఈ యాప్ అంకురార్పణ చిత్తూరు జిల్లాలో జరిగిందని చెప్పారు. ప్రస్తుతం డిజిటలైజేషన్ ప్రక్రియ ఊపందుకున్న తరుణంలో విధిగా స్వయం సహాయక సంఘాల సమగ్ర వివరాల కోసం ఈ యాప్ ను రూపొందించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో దీనివల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా మండల స్థాయిలో ఏపీఎంలు, సీసీలు దీనిపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అందుకోసమే ఈ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనివల్ల పేపర్ లెస్ తరహాలో స్వయంసహాయక సంఘాల సమగ్ర వివరాలను నిక్షిప్తం చేసుకోవచ్చన్నారు. క్షేత్రస్థాయిలో ఏపీఎంలు సీసీలు ఈ యాప్ పై మండల గ్రామస్థాయిలో సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన ఏపీఎం సీసీ లు తదుపరి గ్రామా స్థాయి సంఘమిత్రలకు పై అంశాలమీద సమగ్ర శిక్షణ కల్పించి భవిష్యత్తులో మంచి ప్రయోజనాలకు నాందిగా మారుతున్న లోకోస్ విధానం పట్ల నిర్లక్ష్యం చేయకుండా సమగ్ర సమాచారాన్ని ఇందులో క్రోడీకరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డిపిఎం వెంకటేష్, ట్రైనర్ శంకర్, తొమ్మిది మండలాలకు చెందిన ఏపీఎంలు, సీసీలు పాల్గొన్నారు.

ముద్దాయిని కోర్టులో హాజరు పరచిన క్రైమ్‌పోలీసులు

ముద్దాయిని కోర్టుకు తీసుకొచ్చిన క్రైమ్ పోలీసులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: పెండింగ్ కేసులు పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చిత్తూరు క్రైమ్ పోలీసులు 2010 సంవత్సరం కేసులో జిల్లాలోని 13 సంవత్సరాల క్రితం జరిగిన కొన్ని నేరాలలో ముద్దాయి అయిన మేకల సింహాచలంను చిత్తూరు క్రైమ్ పోలీసులు రాజమండ్రి జైల్ నుంచి తీసుకొచ్చి జిల్లా కోర్టులో హాజరుపరిచారు. జిల్లాలోని పాకాల, సత్యవేడు, మదనపల్లి, పీలేరు, ఇతర పోలీస్‌స్టేషన్‌లలో ఇతనిపై పలు కేసులు నమోదయ్యాయి. ముద్దాయి సింహాచలం (42) గోకవరం మండలం తూర్పు గోదావరి జిల్లాకు చెందిన వ్యక్తి.

కుప్పంలో ఉద్రిక్తత

- వైసీపీ, టీడీపీ నేతల మధ్య ఘర్షణ
- అగ్నికి ఆహుతైన ద్విచక్ర వాహనం

గొడవ సందర్భంగా గుమికూడిన జనం

పూర్తిగా దగ్ధమైన ద్విచక్ర వాహనం

ప్రజాశక్తి-కుప్పం: స్థానిక టీడీపీ నేత బాలు ఇంటిపై వైసీపీ కౌన్సిలర్, వారి అనుచరులు దాడి చేసి ద్విచక్ర వాహనానికి నిప్పంటించారు. వివరాల్లోకి వెళితే శుక్రవారం లక్ష్మీపురం గ్రామంలో జాతర సందర్భంగా టిడిపి, వైసిపి వర్గాలకు స్వల్ప ఘర్షణ జరిగింది. ఈ సందర్భంగా శనివారం ఉదయం టీడీపీ నేత బాలు ఇంటిపై కర్రలు తీసుకుని కుర్రాళ్ళతో దాడి చేస్తూ పోలీసులు సమక్షంలోనే రెచ్చిపోయారు. ప్రశాంతతకు నిలయమైన కుప్పం లో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోవడం దా రుణమని కుప్పం ప్రజలు వాపోతున్నారు. ప్రస్తుతం కుప్పంలో వాతావరణం వేడెక్కడంతో ఎప్పుడు ఏమి జరుగుతుందో అన్న భయాందోళనలతో స్థానిక ప్రజలు, పోలీసులు పహారా కాస్తున్నారు. బాలు ఇంటి వద్ద ఆపి ఉన్న ద్విచక్ర వాహనానికి నిప్పంటించారు. దీంతో ద్విచక్ర వాహనం పూర్తిగా కాలి బూడిదైంది. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ కుప్పం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మునిరత్నం, తెలుగుదేశం నాయకులు, అభిమానులు బాలు ఇంటికెళ్లి అతన్ని పరామర్శించారు. అనం తరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

సిపిఐ, ఏఐటియుసి పిలుపు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా చిత్తూరు ఏఐటీయూసీ ముఖ్యుల సమావేశం చిత్తూరులో శనివారం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు మాట్లాడుతూ కార్మికులకు పండుగ రోజు అయిన మేడే కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. కార్మికులు పోరాటాలు, ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక హక్కులను, చట్టాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కాలరాయడం దుర్మార్గం అన్నారు. దీనికి వత్తాసు పలుకుతున్న వైసీపీ ప్రభుత్వాన్ని కార్మికవర్గం ఎండగట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపైన పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ నగర కార్యదర్శి ఎ.సత్యమూర్తి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను, హక్కులను కాలరాస్తుంటే తమిళనాడు రాష్ట్రంలోని ముఖ్యమంత్రి అఖిలపక్ష పార్టీలు అడ్డుకుంటుంటే మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం వత్తాసు పలకడం దుర్మార్గం అన్నారు. మే 1న ఉదయం 6:30 నుండి మేడే ఉత్సవం సందర్భంగా జండా ఆవిష్కరణ జరుగుతుందన్నారు. సమావేశంలో సిపిఐ నాయకులు కె.మణి, వి.సి.గోపినాథ్, ఏఐటీయూసీ నాయకులు బి.ఆర్ముగం రెడ్డి, దాసరి చంద్ర, పి.రఘు పాల్గొన్నారు.

మేడే సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు

మెగా పీపుల్స్ సర్వే విజయవంతం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ శ్రీనివాసులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: క్షేత్రస్థాయిలో వైసీపీ క్యాడర్ నిబద్ధత, పట్టుదలతో పనిచేసి ఈ సర్వేని పారదర్శకంగా నిర్వహించారని, ఈ అద్భుతమైన ఫలితాలతో దేశంలోని ఏ రాజకీయ పార్టీ చేపట్టలేని అతిపెద్ద పబ్లిక్ సర్వేగా జగనన్నే మా భవిష్యత్తు మెగా పీపుల్స్ సర్వే నిలిచిందని ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు తెలిపారు. శనివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుల, వర్గ, రాజకీయాలకు అతీతంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా భారీ స్థాయిలో పాల్గొన్నందున సర్వేకు అపూర్వ స్పందన వచ్చిందన్నారు. నిష్పక్షంగా సాగిన ఈ సర్వేని నిర్వహించడం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ప్రజల నుంచి వచ్చిన మద్దతుకు రుజువుగా ఈ ప్రజా మద్దతు పుస్తకం మీ ముందు ఉంచుతున్నాం. ఈ ప్రజా మద్ధతు బుక్‌లెట్స్‌ను చూడండి, రాష్ట్ర ప్రజలు వారి భవిష్యత్తు కోసం సీఎం జగన్‌ను మాత్రమే విశ్వశిస్తున్నారని చెప్పడానికి ఇదే సాక్ష్యం అన్నారు. ప్రతి నియోజకవర్గంలో విలేకరుల సమావేశం ద్వారా అత్యంత పారదర్శకమైన ఈ మెగా సర్వే ఫలితాలని ప్రకటిస్తున్నాం. సర్వేలో భాగంగా ఎన్ని కుటుంబాలను సందర్శించాం, ఎన్ని మిస్డ్ కాల్స్ వచ్చాయి వంటి సమాచారాన్ని పూర్తిగా వెల్లడిస్తామన్నారు.

రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడిపై చర్యలు తీసుకోవాలి

ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకులు

నిరసన వ్యక్తం చేస్తున్న మహిళా సమాఖ్య నాయకులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింఘ్ మహిళా రెజ్లర్స్‌పై లైంగిక వేధింపులకు పాల్పడటాన్ని నిరసిస్తూ, తమకు న్యాయం చేయాలని, తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ బ్రిజ్ భూషణ శరణ్ సింగ్ పై కేసును నమోదు చేసి, భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని కోరుతూ శనివారం స్థానిక ప్రశాంత్ నగర్‌లో ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహిళా నాయకులు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా క్రీడాకారులు ఢిల్లీలో ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోని ప్రభుత్వ అధికారుల వైఖరిని నిరసిస్తూ, మహిళా రెజ్లర్స్‌కు న్యాయం చేయాలని, బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై చట్టపరమైన చర్యలు తెలుసుకోవాలని కోరుతూ భారత జాతీయ మహిళా సమాఖ్య ఇచ్చిన పిలుపు మేరకు చిత్తూరు ప్రశాంత్ నగర్ కాలనీలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఎస్.జయలక్ష్మి, జిల్లా కార్యదర్శి కె.విజయగౌరీ, చిత్తూరు నగర కార్యదర్శి కె.రమాదేవి, నాయకులు జమీలాబీ, నాగరత్నమ్మ, శ్యామల, చిట్టెమ్మ, లతా తదితరులు పాల్గొన్నారు.

పాలమందలో వైఎస్సార్ కంటి వెలుగు

ప్రజాశక్తి-సోమల: సదుం మండలం పాలమంద గ్రామంలో చెరుకు వారిపల్లి వైద్యాధికారిణి గిరీష రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. 60 ఏళ్లు పైబడిన అవ్వ, తాతలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు, ఆపరేషన్లు చేపట్టనున్నట్లు వైద్యాధికారిణి తెలిపారు. ఈ కార్యక్రమంలో 86 మంది పరీక్షలు చేయించుకున్నట్లు వీరిలో 29 మందికి కంటి అద్దాలు, ఏడు మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించినట్లు కంటి వైద్య నిపుణులు పెంచలయ్య తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు నీలకంఠ, ఉదయ భాస్కర్, భాగ్య లక్ష్మి, జానకి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాఫీసా, ఆరోగ్య కార్యకర్త ఓబులమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం

ప్రజాశక్తి-సోమల: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం, వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. తల్లిదండ్రుల సమావేశంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు పలు సూచనలను అందజేశారు. సెలవుల్లో పిల్లలు ఎండకు తిరగకుండా, వడదెబ్బ తగలకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా బావులు, చెరువుల వద్దకు ఈతకు వెళ్లకుండా నివారించాలని, రోజూ విద్యార్థులతో చదివించాలని ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను పై తరగతులకు చేర్పించాలని సూచించారు. అనంతరం వార్షికోత్సవ వేడుకలలో సరస్వతీ పూజ ఓం ఆకారాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులతో పలు పాటలు, పద్యాలను తల్లిదండ్రులకు వినిపించి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కూకటి వారిపల్లి, కందూరు, తుగడం వారిపల్లి, పేగలవారి పల్లి, నెల్లిమంద, పెద్ద ఉప్పరపల్లి, సూరయ్య గారి పల్లి, చిన్న సోమల, వల్లిగట్ల, చింతల వారి పల్లి పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశాలు, వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు.

రేపటి నుంచి అథ్లెటిక్స్ శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-కార్వేటినగరం: జిల్లా విద్య శిక్షణా సంస్థలో మే 1వ తేదీ నుంచి సమ్మర్ అథ్లెటిక్స్, వాలీబాల్ క్రీడలపై వేసవి శిక్షణా తరగతులు ఉంటాయని డైట్ ప్రిన్సిపల్ శేఖర్ అన్నారు. శనివారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ 16 సంవత్సరాల లోపు ఉన్న బాల బాలికలకు 30 రోజులు వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడల్లో క్రీడా నిపుణులైన లక్ష్మీపతి, విజయకుమార్‌లతో శిక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఆసక్తి కలిగిన క్రీడాకారులు వినియోగించుకోవాలన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతంలో ఉన్న వారికి ఇది చక్కటి అవకాశమన్నారు. క్రీడా శిక్షణలో గతంలో శిక్షణ పొందిన జాతీయ స్థాయిలో అథ్లెటిక్స్ క్రీడల్లో పాల్గొని మంచి ప్రతిభ చాటుకున్నారని గుర్తుచేశారు. ఇతర వివరాలకు 9966799710, 7799448454 నంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

సంఘ సభ్యులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-యాదమరి: కుటుంబ పెద్దలను కోల్పోయిన ముగ్గురు స్వయం సహాయక సంఘాల సభ్యులకు శనివారం ఏపీఎం కల్పలత రెడ్డి ఆధ్వర్యంలో తోటి సభ్యులు తమ వంతు ఆర్థిక సాయం చేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఇటీవల మండల పరిధిలోని కష్ణంపల్లికి చెందిన స్వయం సహాయక సంఘ సభ్యులైన దేవి, సరళ, మాధవరం గ్రామానికి చెందిన కోమల భర్తలు వేర్వేరు ప్రమాదాల్లో మతి చెందారు. దీంతో కుటుంబ పెద్దలను కోల్పోయిన సభ్యులకు తమ వంతు సాయం చేయాలని తోటి సభ్యులు నిర్ణయానికి వచ్చారు. దీంతో వారి పిల్లల భవిష్యత్తును దష్టిలో ఉంచుకుని ఈ ముగ్గురు సంఘ సభ్యులకు చెందిన ఎనిమిది మంది పిల్లలకు ఒక్కొక్కరికి రూ.12,500 చొప్పున మొత్తం రూ.లక్షను బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేసి తమ ఉదారతను చాటుకున్నారు. కార్యక్రమంలో వెలుగు సీసీలు లక్ష్మీపతి, వెంకటేష్, సంఘమిత్రలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో సామాజిక తనిఖీ శిక్షణ

ప్రజాశక్తి-యాదమరి: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ 14 కండ్రిగ ముస్లిం వాడ పాఠశాలలో శనివారం పాఠశాల సామాజిక తనిఖీ శిక్షణా కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల అభివద్ధి కార్యక్రమాలను, విద్యాభివద్ధిలో పాఠశాల విద్యార్థుల ప్రోగ్రెస్, నాడు-నేడు కార్యక్రమంలో పాఠశాల తల్లిదండ్రుల కమిటీ బాధ్యతలు, పాఠశాల సామాజిక ఆడిట్, పాఠశాలకు నిధుల జమ, ఖర్చులను తల్లిదండ్రుల కమిటీ సభ్యులకు క్షుణ్ణంగా వివరించారు. పాఠశాలలో ఆయాగ పనిచేస్తున్న అవలున్ భర్త ఫైరుల్లను పాఠశాల వాచ్‌మెన్‌గా మే 1వ తేదీ నుంచి పాఠశాల తల్లిదండ్రుల కమిటీ సభ్యుల ఆమోదంతో నియమించారు. తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ ఎస్.కె షమీం, పీసీ కమిటీ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, 14 కండిగ ముస్లిం వాడ గ్రామ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ పవన్‌కుమార్ పాల్గొన్నారు.

తూతూమంత్రంగా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశం

ప్రజాశక్తి-సోమల: స్థానిక అభివద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశం తూతూ మంత్రంగా సాగింది. కమిటీ సభ్యులకు, పత్రికా విలేకరులకు ముందస్తు సమాచారం లేకుండా యథాతథంగా గతంలో సమావేశాల లాగానే మమ అనిపించి ఊపిరి పీల్చుకున్నారు.

అన్ని వార్డుల్లో సమానంగా అభివృద్ధి పనులు

మున్సిపల్ సమావేశంలో ఛైర్మన్ పీజీ నీలమేఘం

ప్రజాశక్తి-నగరి: సమానంగా 29 వార్డుల్లోనూ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ పీజీ నీలమేఘం తెలిపారు. శనివారం నగరి మున్సిపల్ కార్యాలయంలో ఆయన సాధారణ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి సమావేశపు అజెండాను సభ్యులకు చదివి వినిపించారు. అజెండాలో ఏవైనా అభ్యంతరాలుంటే తెలపాలన్నారు. అభ్యంతరాలు లేవని సభ్యులు అజెండాను ఆమోదించారు. మున్సిపల్ ఛైర్మన్ పీజీ నీలమేఘం మాట్లాడుతూ అన్ని వార్డుల్లోను ప్రాధాన్యతా ప్రాతిపదికన సమానంగా అభివద్ధి పనులు చేపడుతున్నామని, ఏవైనా ఇతర సమస్యలుంటే చెప్పాలన్నారు. దీనిపై కౌన్సిలర్

దయానిధి మాట్లాడుతూ కీళపట్టు శివారుల్లో ఉన్న టైర్ల బర్నింగ్ ఫ్యాక్టరీ కారణంగా కాలుష్యం అధికంగా వ్యాపిస్తోందన్నారు. సమీపంగా జగనన్న కాలనీ ఉందని 1267 నివాసాలు అక్కడ నిర్మిస్తున్నామని ఆ ప్రాంతంలో కలుషిత ఫ్యాక్టరీ ఉండకూడదని దానిని నిషేదించాలని కోరారు. ఇతర కౌన్సిలర్లు కూడా ఈ అంశంపై ఏకీభవించారు. దీనిపై ఛైర్మన్ మాట్లాడుతూ అధికారులు ఆ ఫ్యాక్టరీని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో కౌన్సిలర్ దేవరాజులు, 10వ వార్డు కౌన్సిలర్ భారతి, వైస్ ఛైర్మన్లు వెంకటరత్నం, బాలన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మేనేజర్ శేఖర్, టీపీవో నీరజాక్షి, మెప్మా అధికారి సునీత, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వివాదంలోని ఇంటి స్థల పరిశీలన

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని కానాల ఇండ్లు గ్రామంలో ఇద్దరు వ్యక్తుల మధ్య వివాదంగా ఉన్న ఇంటి స్థలాన్ని బాధితుల ఫిర్యాదు మేరకు శనివారం జాతీయ మానవ హక్కుల అవినీతి నిర్మూలన సంస్థ కమిటీ గ్రామంలోకి వెళ్లి పరిశీలించారు. గ్రామంలోని బాధితురాలని వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితురాలు షాహిదాబి తెలిపిన వివరాల మేరకు తాత నన్నే సాహెబ్ బ్రతికి ఉండగానే 1999 సం. ఆయన పేరున ఉన్న ఒక ఎకరా భూమి, నివాసముంటున్న మూడు సెంట్లు ఇంటి స్థలాన్ని తన పేరున వీలునామా రాసి ఉంచారని వివరించారు. తాను 15 సం. నుంచి తాతకు సేవలందించానని అందుకు, ప్రతిఫలంగా ఇంటి స్థలం, వ్యవసాయ భూమి ఇచ్చారన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఆ ఇంటిలోనే కాపురం ఉంటున్నానని తన తండ్రికి చెందిన ఇంటిని వేరే వాళ్ళు కొనుగోలు చేసుకుంటే తాను ఉన్న ఇంటిని కూడా డబ్బులకు తీసుకున్నామని ఖాళీ చేయాలని బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆవేదనతో కంటి తడి పెడుతూ మానవ హక్కుల నాయకులకు వివరించింది. ఆమె వాదనను విన్న మానవ హక్కుల నాయకులు ఇరువురి రికార్డులను పరిశీలించిన అనంతరం షాహిదాబి చెప్పిన విషయాలలో న్యాయంగా ఉంటే ముందుండి పోరాటంతో పరిష్కరిస్తామని హామీ

ఇచ్చారు. కాపురమున్న ఇంటి చుట్టూ దౌర్జన్యంగా కాంపౌండ్ వేయడం సమంజసం కాదని, అలా చేయడం వ్యక్తి యొక్క మనోభావాలు దెబ్బ తీయడంతోపాటు, సాటి మనుషులు దగ్గర అవమానపరిచినట్లు అవుతుందని, సమస్య ఉన్నప్పుడు పెద్దల సమక్షంలో సామరస్యంగా పరిష్కరించుకోవాలే తప్ప దౌర్జన్యంగా చొరబడడం మానవ హక్కులు ఉల్లంఘించడమేనని అభిప్రాయ వ్యక్తం చేశారు. పరిశీలించిన వారిలో మానవ హక్కుల జిల్లా అధ్యక్షులు డివి మునిరత్నం, సహాయ కార్యదర్శి వేలయుధం, నియోజకవర్గ కార్యదర్శి రవికుమార్, ఉపాధ్యక్షులు మోహన్ బాబు, సహాయ కార్యదర్శి వినోద్ కుమార్, మహిళ అధ్యక్షురాలు రాజేశ్వరి, హేమలత, చెంగప్ప, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ జెండా .. ప్రజలకు అండ

మంత్రి సోదరులు రామ్‌ప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి-నగరి: మనం మోసిన జెండా ప్రజలకు అండగా ఉందని మంత్రి ఆర్కేరోజా సోదరులు రామ్‌ప్రసాద్ రెడ్డి అన్నారు. మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాల ముగింపును పురస్కరించుకొని శనివారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి ఆదేశాల మేరకు నియోజక వర్గ స్థాయిలో పార్టీ శ్రేణులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్‌ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో నగరి టాప్‌లో నిలిచి 28 స్థానం సాధించడమే కాకుండా 65వేల మిస్డ్ కాల్స్ రావడం కార్యాచరణకు నాయకులు పడ్డ కష్టానికి ఫలితం అన్నారు. గత ఎన్నికల సమయంలో జగనన్న వెంట నిలిచి మనం మోసిన జెండా రెండు లక్షల మంది ఉద్యోగాలు ఇప్పించిందని, కొన్ని లక్షలు మంది వాలంటీర్లకు ఉపాధి కల్పించిందని, 33 లక్షల మందికి ఇండ్ల పట్టాలతోపాటు ఇల్లు నిర్మించి ఇస్తోందన్నారు. సమావేశ అనంతరం జగనన్నే మా భవిష్యత్తు

కార్యక్రమంలో సాధించిన ప్రగతిని చూపే పోస్టర్లను ఆయన విడుదలచేసి పార్టీశ్రేణులకు అందించారు. కార్యక్రమంలో నగరి, పుత్తూరు మున్సిపల్ ఛైర్మన్లు పీజీ నీలమేఘం, హరి, ఎంపీపీలు మునివేలు, దీప, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలకష్ణ, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మాహిన్, తెలుగు సాహిత్యఅకాడమీ డైరెక్టర్ జయశ్రీ శ్యామ్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు వేగంగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి-సోమల: మండలంలో రెండవ విడతలో మంజూరైన నాడు-నేడు పనులను పాఠశాలల్లోనూ, జూనియర్ కళాశాలలోనూ వేసవి సెలవులు ముగిసేలోపు పూర్తి చేయాలని ఎంపీడీఓ నాగరాజు కోరారు. మండల విద్యా వనరుల కేంద్రంలో శనివారం ఎంఈఓ కేశవ పిళ్ళై, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గంగాధర్ నాయుడు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివరత్నమ్మ నాడు-నేడు రెండవ విడత నిధులు మంజూరైన ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ వేసవి సెలవులు పిల్లలకే కానీ ఉపాధ్యాయులకు కాదని, నాడు- నేడు పనులు చేపట్టిన పాఠశాలల్లో సిబ్బంది మూడు రోజులకు మించి సెలవులు పెట్టరాదన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రధానోపాధ్యాయులందరూ ప్రభుత్వ ఆదేశాలను తప్పక పాటించాలని చెప్పారు.

- నాడు నేడు కింద ప్రభుత్వం నిధులను మంజూరు చేసి

పాఠశాలల్లో అభివద్ధి పనులను చేపడుతుందని ఈ పనులలో నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని సర్పంచ్ భాషా మసూద్ తెలిపారు. శనివారం మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తరగతి గదుల నిర్మాణాలను ఎంపీపీ ఈశ్వరయ్య సర్పంచ్ పాఠశాల కమిటీ సభ్యులు పరిశీలించారు.

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం సాహసోపేతం

ప్రజాశక్తి-గంగవరం: 1998 డిఎస్సి తాజా ఉపాధ్యాయుల నిరంతర పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం సాహసోపేత నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని ఎంపిడిఒ శివప్రసాద్ అన్నారు. శనివారం మండలంలో నూతనంగా నియమితులైన 1998 టీచర్‌లు ఆత్మీయ సమావేశం ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మందిరంలో జరిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ దాదాపు 25 సంవత్సరాలనుంచి పోరాడి ఉద్యోగాలు సాధించుకోవడం మొదటిసారి మిమ్మల్నే చూస్తున్నానన్నారు. ఈ ప్రభుత్వంలో 1998వారికి ఉపాధ్యాయ ఉద్యోగాలు రావడం మీ అందరి అదష్టం అన్నారు. ఏంఈఓ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మీరందరూ ఉపాధ్యాయులుగా విద్యార్థులకు చక్కటి భోధన చేసి మండలానికి జిల్లా స్థాయిలో మంచి పేరు తీసుకురావాలన్నారు. మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ప్రహ్లాద మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హామీ మేరకు మీ అందరికీ ఉద్యోగాలు వచ్చాయన్నారు. మాజీ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమచంద్రారెడ్డి మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా నలుగుతున్న 1998 డియస్సి సమస్యను

ప్రభుత్వాలు, ముఖ్యమంత్రులు మారినా పరిష్కారం కాని సమస్యను పాద యాత్రలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఉపాధ్యాయులుగా నియామకాలు జరుపడం చరిత్రలో లిఖించ దగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో ఎన్జిఒ సంఘం అధ్యక్షులు ఆనంద్ బాబు, వైసీపీ ముఖ్య సీనియర్ నాయకులు చలపతి రెడ్డి, చంద్రప్ప, ఏటిగడ్డ శ్రీరాములు రెడ్డి, 1998 మండల ఉపాధ్యాయులు, సీనియర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎంగా ప్రజలు ఎన్నుకుంటారు: డిప్యూటి సిఎం

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: 2024లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి పట్టంకట్టి జగన్‌మోహన్ రెడ్డిని మళ్ళీ సీఎంగా ప్రజలు ఎన్నుకుంటారని డిప్యూటీ సీఎం నారా యణస్వామి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని ఎల్లా పల్లె, ఎల్లా పల్లె దళితవాడలో ఇంటింటికీ వెళ్ళి నేతలు, అధికారులతో కలిసి డిప్యూటీ సీఎం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా డిప్యూటీ



సీఎం మాట్లాడుతూ ప్రతి ఇంటిలో కుటుంబ సభ్యుల్లో ఒకరిద్దరికి వైసీపీ ప్రభుత్వం తరపున అందించే సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరాయని చెప్పారు. మాజీ సీఎం రామారావు తెలుగుదేశం పార్టీ పెడితే ఆయనకు వెన్ను పోటు పొడిచి, టీడీపీని లాక్కొన్న ఘనత చంద్రబాబు నాయుడు కే చెల్లిందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ అనిత, మండల ఆర్బీకే యూనియన్ ఛైర్మన్ బలరామ్ రెడ్డి, ఎల్లాపల్లె సర్పంచ్ జాయ్ ఎలిజబెత్ ఏసురత్నం, ఎంపీడీఓ శ్రీదేవి, తహశీల్దార్ ఇన్బనాథన్, ఎంపీటీసీ లారెన్స్, నేతలు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: సంక్షేమ ఫలదాత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అని పూతలపట్టు శాసనసభ్యులు ఎంఎస్ బాబు అన్నారు. శనివారం మండలంలోని కాట్టప్ప గారి పల్లి పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఎంపీడీఓ హరిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, జడ్పిటిసి సోమశేఖర్, సింగిల్ విండో ఛైర్మన్ దత్తు రెడ్డి, సర్పంచ్ బాలాజీ, ఎంపీటీసీ హరి, పలువురు మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్వేటినగరం: దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా సంక్షేమ పథకాలు అందిస్తూ, పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న రాష్ట్ర సీఎం జగన్ అంటే మా నమ్మకం.. మా ధైర్యం అంటూ గ్రామాల్లో స్వచ్ఛందంగా ప్రజలు ముందుకొస్తున్నారని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎంఎం విసలాంలో ఉప ముఖ్యమంత్రి కుమార్తె కప్పా లక్ష్మి జగనన్నే మా భవిష్యత్తు, నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ధనంజయ వర్మ, కార్వేటినగరం సర్పంచ్ ధనంజయ వర్మ, వైస్ ఎంపిపి కార్తీక్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి, వెంకటేష్, పురందర్, శేషాద్రి, చందు రాజు తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు పలువురి సంఘీభావం

ప్రజాశక్తి-గుడిపల్లి: మండలంలోని ద్రావిడ విశ్వవిద్యాలయంలో పొరుగు సేవల సిబ్బంది సమ్మె రెండవ రోజుకి చేరుకుంది. ఉద్యోగులందరూ ఏకతాటిపై తమ ప్రధాన డిమాండ్లైన పెరిగిన జీతభత్యాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని వర్సిటీ ప్రధాన ద్వారం వద్ద శనివారం శాంతియుతంగా నిరసన తెలియజేశారు. ఈ నిరసనకు వర్సిటీలోని కాంట్రాక్ట్ అధ్యాపకులు సంఘీభావం తెలిపారు. ఎన్నో ఏళ్లుగా విశ్వవిద్యాలయానికి కషి చేస్తున్న ఉద్యోగులపై శీతకన్ను వేయడం సమచితం కాదని కాంట్రాక్ట్ లెక్చరర్స్ సభ్యులైన శ్రీనివాసులు మోహన్ బాబు, కష్ణారెడ్డి అన్నారు. అలాగే జనసేన పార్టీ తరపున ఆ పార్టీ జిల్లా కన్వీనర్ రామ్మూర్తి, గుడిపల్లి మండల పార్టీ ప్రధాన సభ్యులు అమీర్, రామకుప్పం మండలం నుంచి జాయింట్ సెక్రటరీ వేణు, జనసేన పార్టీ తరపున ఈ సమస్యను ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి మనోహర్, పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దష్టికి తీసుకెళ్లి సానుకూలంగా పరిష్కారం సూచించేలా పార్టీ తరపున ప్రకటన చేయిస్తామని హామీ ఇచ్చారు.

ఉపాధి పనుల తనిఖీ

ప్రజాశక్తి-గుడిపల్లి: మండలంలోని శెట్టిపల్లి గ్రామ పంచాయతీ, శెట్టిపల్లి, జ్యోగ్యానూరు, కప్పలనాతం గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం ఎంపీడీఓ రమణ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కూలీలతో మాట్లాడుతూ సదుపాయాలు కల్పిస్తున్నారా లేదా, ఎన్ని రోజుల నుంచి పని చేస్తున్నారు, ఎన్ని రోజులు పనులు కల్పిస్తున్నారు అనే విషయాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే పనిలో ఏదైనా సమస్యలు ఉంటే తనను సంప్రదించాలని కూలీలకు ఆయన తెలియజేశారు.

కుట్టు మిషన్ల పంపిణీ

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: స్థానిక జోసెఫ్ కాన్వెంట్ స్కూల్ ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్ శిక్షణ కల్పించి సీఎం ఎస్ఎస్ఎస్ సహకారంతో జోయాలుకాస్ సంస్థ చిత్తూరు మేనేజర్ దేవదాస్ మహిళలకు శనివారం 25 కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. మహిళల ఆర్థిక అభివద్ధికి జోయాలుకాస్ సంస్థ పలు సేవా కార్యక్రమాలను చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మహిళలు కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని చెప్పారు. కార్యక్రమంలో సీఎం ఎస్ఎస్ఎస్ డైరెక్టర్ మనోహర్, షార్జానా, జోసఫ్ కాన్వెంట్ స్కూల్ సిస్టర్ శాలిని, టైలరింగ్ శిక్షకురాలు మనిలినా, ఫాదర్ వరప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా బలిబండి కూడు

ప్రజాశక్తి-కార్వేటినగరం: అమ్మపల్లి పాయకట్టులో కృష్ణాపురం జలాశయం సమీపంలో వెలిసిన శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి వారి వార్షిక మహాభారత ఉత్సవాల్లో భాగంగా శనివారం బలిబండి కూడు ఉత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కులున్న భక్తులు చుట్టుపక్కల గ్రామాల నుంచి వేపాకులతో అలంకరించిన ఎడ్ల బండ్లతో ఆలయ ప్రాంగణానికి పెద్ద ఎత్తున చేరుకున్నారు. దీంతో భీముని వేషదారి ఎడ్ల బండిపైకి ఎక్కి బకాసురునికి బండి కూడు తీసుకువెళ్లే ఘట్టాన్ని భక్తులకు కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు.

వైభవంగా ద్రౌపదీ కల్యాణం



ప్రజాశక్తి-గుడిపల్లి: మండలంలోని యామగానపల్లి గ్రామంలో నెలకొని యున్న ధర్మరాజులు ఆలయంలో మహాభారతంలో భాగంగా 18 రోజుల జాతర నిర్వహిస్తారు. ఈ జాతరలో భాగంగా శుక్రవారం రాత్రి ద్రౌపతి కళ్యాణం ఘట్టాన్ని భారీ భక్త సమూహం మధ్యలో అత్యంత వైభవంగా ఆలయ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణ ఉత్సవాన్ని తిలకించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.

ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి కేజీ సత్రం వద్దచోటు చేసుకుంది. పోలీసులు కథనం మేరకు వివరాలు... చిత్తూరు నుంచి పలమనే రుకు వెళుతున్న కారుకు కేజీ సత్రం వద్ద అడ్డంగా మరో కారు దూరడంతో కారు ఢీకొంది. ఈ సంఘటనలో కల్లూరుపల్లికి చెందిన పురుషోత్తంకు గాయాలు కాగా చికిత్స నిమిత్తం సీఎంసికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మతి చెందాడు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు.

భర్త వేధింపులు తాళలేక ఫిర్యాదు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని నంజంపేట గ్రామానికి చెందిన షేక్ దిల్షాద్ అనే మహిళ తన భర్త వేధింపులు తాళలేక శనివారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన చోటుచేసుకుంది. వివరాలు...అన్నమయ్య జిల్లా చిన్నమండ్యం దర్గా కాలనీకి చెందిన మియాజాతో తనకు రెండవ వివాహం జరిగిందని, వివాహ అనంతరం సంసారంలో చిన్నచిన్న గొడవలు జరుగుతూ తన భర్త నిత్యం వేధిస్తూ డబ్బులు అడుగుతూ తన పేరున ఉన్న ఇంటిని తన భర్త పేర రాసివ్వాలని వేధించేవాడని ఈ క్రమంలో తాను ఇల్లు రాసి ఇవ్వడానికి అంగీకరించక పోవడంతో అసభ్య పదజాలంతో తిడుతూ ఈనెల 26వ తేదీ తనను కర్రతో కొట్టాడని, భర్త వేధింపులు తాళలేక స్వగ్రామానికి వచ్చి కుటుంబ సభ్యులతో మాట్లాడి తన భర్త వేధింపుల నుండి కాపాడాలని పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

డిసిసిబి బ్యాంకు ఏర్పాటు పనుల పరిశీలన

ప్రజాశక్తి-వెదురుకుప్పం: రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహాసముద్రం జ్ఞానేంద్రరెడ్డి సొంత భూమిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న డిసిసిబి బ్యాంకు పనులను జిల్లా కేంద్ర సహకార సంస్థ సీఈఓ మనోహర్ గౌడ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా నూతన బ్యాంకులో అవసరమైన భద్రతపై మండల సింగిల్ విండో అధ్యక్షులు కారేటి గోవిందరెడ్డి, సీఈఓ కష్ణారెడ్డిలకు సూచనలు చేశారు. త్వరలో పెనుమూరులో డిసిసిబి బ్యాంక్ ప్రారంభోత్సవం చేపట్టనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా సహకార బ్యాంకు మేనేజర్లు ధనంజయ రెడ్డి, రమేష్, వైసీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి కంచర్ల చక్రవర్తి నాయుడు, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు మహాసముద్రం ప్రదీప్ రెడ్డి, రావెళ్ల చెన్నకేశవులు నాయుడు, పయని తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని దేవదొడ్డి, ఎం.కొత్తూరులో జనసేనపార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, ముఖ్య అతిథులుగా పలమనేరు నియోజకవర్గం నాయకులు జిల్లా కార్యదర్శి పసుపులేటి దిలీప్, మండల అధ్యక్షులు చైతన్య ఆధ్వర్యంలో శనివారం జరిగింది. స్థానిక రాయల్ మహల్‌లో పలమనేరు నియోజకవర్గ జనసైనికులు సమావేశంలో అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లాలో పార్టీ ప్రతి మండలంలో కమిటీలు ఉన్నాయని, బూత్ స్థాయి నుంచి కమిటీలు వేసి పార్టీ బలోపేతానికి కషి చేయాలన్నారు. కార్యక్రమంలో 5 మండల ఇన్‌ఛార్జులు, రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన, జిల్లా ఉపాధ్యక్షులు మధు, నెల్లూరు ఇన్‌ఛార్జ్ యుగంధర్, ప్రధాన కార్యదర్శి తులసి ప్రసాద్, కార్యదర్శులు ఆనంద్, బాటసారి, రామ్మూర్తి, వేణు, జన సైనికులు పాల్గొన్నారు.

ఘనంగా ఉరుసు

ప్రజాశక్తి-సోమల: స్థానిక దర్గాగుట్టపై హజరత్ మహబూబ్ సుభాని 67వ ఉరుసు ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. షేక్ ఆదం ఆలీషా ఖాదర్ బాబా వారి 51వ గంధం ఊరేగింపును ఫకీర జరబులతో, కత్తి సాములతో ఊరేగింపును పురవీధులలో నిర్వహించారు. రాత్రి ఖవ్వాలి పాటలతో ప్రజలను ఆనందింపజేశారు. ఉరుసు సందర్భంగా దర్గా గుట్ట పరిసరాలు రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో గంధం ఊరేగింపులో పాల్గొన్నారు.

'80 శాతం ప్రజలు వైసీపీ పక్షానే'

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ప్రజలు వైసీపీ పక్షాన 80 శాతం ఉన్నారని పూతలపట్టు శాసనసభ్యులు ఎంఎస్ బాబు అన్నారు. శనివారం కట్టప్పగారి పల్లి గ్రామంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో గడపగడపకు, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాల్లో ప్రజల స్పందన జగన్‌మోహన్‌రెడ్డికి విశేషంగా ఉందని, రాబోవు ఎన్నికల్లో తిరిగి జగన్‌ను సీఎం చేయడమే తమ ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, జడ్పిటిసి సోమశేఖర్, సింగిల్ విండో ఛైర్మన్ దత్తు రెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ నారే సోమశేఖర్, సర్పంచులు జి బాలాజీ, భారతి, సుబ్రమణ్యం, కే బాలాజీ, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మొగిలీశ్వర, నాయకులు కిషోర్ బాబు, మహేంద్ర, జగదీష్, కరుణాకర్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.